# మహేశ్వరి

**-ఎం.నాగలక్ష్మి**

"శ్రీనివాసరావుగారు ఈ ఇంట్లోనే ఉంటారండీ" కరివేపాకు మొక్కలో బియ్యం కడుగు నీళ్లు పోస్తున్న మహేశ్వరి తలతిప్పి చూసింది. పసితనం వీడని పధ్నాలుగు, పదిహేనేళ్ల కుర్రాడు. పచ్చగా, సన్నగా రివటలా ముద్దు వస్తున్నాడు.

ఎందుకో ఆ పిల్లాడిని చూస్తే చాలా ముచ్చటగా అనిపించింది. ఎక్కడో చూసినట్టు కూడా అనిపిస్తోంది మహేశ్వరికి. శ్రీనివాసరావు కోసం ఇలా చాలామంది రోజూ వచ్చి అడిగిపోతూనే ఉంటారు. వీళ్లింట్లో విశేషమో? పూజో ఏదో ఉండి ఉంటుంది.

"ఎవరి అబ్బాయివి బాబూ..." ఆప్యాయంగా అడిగింది మహేశ్వరి.

"శ్రీనివాసరావుగారి అబ్బాయినండీ."

మహేశ్వరి పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి. 'ఓహో... వీళ్ల నాన్నగారి పేరు కూడా శ్రీనివాసరావు కాబోలు'

"ఎక్కడుంటారు... ఏ వీధి?"

"మాది కొవ్వూరండీ."

మహేశ్వరి ఉలిక్కిపడింది. ఆ అబ్బాయిని పరీక్షగా చూసింది.

భుజానికి వెళ్లాడుతున్న చిన్న సంచీ అప్పుడే మహేశ్వరి దృష్టిలో పడింది. ఆ పిల్లాడి మొహంలో ప్రయాణం చేసి వచ్చిన అలసట. శ్రీనివాసరావుకి చుట్టమా?...ఎవరో? బహుశా అన్నయ్య కొడుకేమో!

"లోపలికి రా బాబూ... నువ్వేమవుతావు శ్రీనివాసరావుగారికి. నీ పేరేంటి?" మహేశ్వరి ఆ కుర్రాడిని ముందు గదిలో కుర్చీలో కూర్చోమని సైగ చేసింది."

"ఇందాకే చెప్పాను కదండీ... శ్రీనివాసరావు గారు మా నాన్నగారు. నా పేరేమో సమీర్. అమ్మకి ఒంట్లో బావుండటం లేదు. నాన్నగారు రెండు నెలలుగా ఊరికి కూడా రాలేదు...ఓ సారి తీసుకురమ్మని చెప్పి పంపింది."

మంచినీళ్లు ఇద్దామని టేబిల్ మీద ఉన్న జగ్ లోంచి నీళ్లు వంపుతున్న మహేశ్వరి చేతులు వణికి గ్లాసు, జగ్ రెండూ కింద పడ్డాయి. లోపలి గది లోంచి చూచాయగా వాళ్ల మాటలు వింటున్న పురుషోత్తంగారు మెల్లిగా హాల్లోకి వచ్చారు.

"ఎవరమ్మా"

మహేశ్వరికి ఏదో అపస్వరం తోస్తోంది. "కొవ్వూరు నుంచి వచ్చాడు..ఈయన అన్నయ్య గారి అబ్బాయి..." మహేశ్వరి తడబడుతూ అంది.

"ఓ...నువ్వు గంగాధరరావుగారి అబ్బాయివన్న మాట. మీ అమ్మ గారూ, నాన్నగారు కులాసానా బాబూ..." పురుషోత్తంగారు కుశలమడిగారు.

సమీర్‌కి చిరాకేసింది ఓ క్షణం. ఎన్నిసార్లు చెప్పినా అర్థమవ్వటం లేదేంటి ఈవిడకి.

"గంగాధరరావుగారు మా పెద్దనాన్నండీ. శ్రీనివాసరావుగారు ఇక్కడ రామాలయంలో పనిచేస్తారే ఆయన మా నాన్నగారు. మా అమ్మకి ఒంట్లో బావుండటం లేదు. నాన్నగారితో చెప్పి ఊరుకి తీసుకెళ్లాలి. రామాలయం ఎక్కడో చెప్తారా?"

మహేశ్వరి తండ్రివైపు అయోమయంగా చూసింది. పురుషోత్తంగారి మొహం నల్లబడింది. నెల్లాళ్ల క్రితమే హార్ట్ ఎటాక్ వచ్చిన తండ్రి ఆరోగ్యం గుర్తుకు వచ్చి మరీ కుంగిపోయింది. కుడిపాదం కింద నేల కదిలిపోతున్నట్టు అనిపించింది. చచ్చుపడ్డ ఎడంకాలుని ఈడుస్తూ వెళ్లి అక్కడే ఉన్న కుర్చీలో కూలబడిపోయింది.

"నాన్నా...నువ్వు లోపలికి వెళ్లి రెస్ట్ తీసుకో... మనసు కుదుటపర్చుకోండి. నేను ఈ అబ్బాయిని రామాలయందాకా వెళ్లి విడిచి వస్తాను..." మహేశ్వరి ధైర్యం కూడగట్టుకుంటూ అంది.

"బాబూ మీ అమ్మగారి పేరేమిటి?... మీ ఇంట్లో ఇంకెవరెవరున్నారు?" పురుషోత్తంగారు కూడదీసుకుంటూ అడిగారు.

"మా అమ్మ పేరు సుభద్ర. నాకో చెల్లెలుంది స్వాతి. రెండో తరగతి చదువుతోంది."

"మీ మామ్మ ... అత్తయ్య..."




"మా పెదనాన్నగారితో పక్క వాటాలో ఉంటా రండీ. మా అమ్మ, అత్తయ్య, మా పెదనాన్న, పెద్దమ్మ, వాళ్ల పిల్లలు ఐదుగురు. నాన్నగారొక్కరే ఇక్కడ పని దొరికిందని వచ్చారండీ. నాన్నగారు మీకు అందరి గురించీ చెప్పినట్టున్నారే!"

ఎంత మోసం, దగా! పెళ్లి కాలేదని చెప్పి తన కూతురిని పెళ్లి చేసుకున్నాడు. మూడేళ్లయింది పెళ్లయి... ఏ రోజూ ఎలాంటి అనుమానం రాలేదు. ఛీ డబ్బు కోసం ఎంత పని చేశాడు. పురుషోత్తం గారు మహేశ్వరి వైపు చూశారు. మహేశ్వరి షాక్ కొట్టినట్టు సమీర్‌వైపు చూస్తోంది అపనమ్మకంగా. మంచం మీద పడుకున్న గణేష్ వైపు ఓసారి చూసింది. ఇందాక సమీర్‌ని చూస్తే ఎక్కడో చూసినట్టు ఉంది అనుకుంది. తన కొడుకు గణేష్ పెద్దయితే అచ్చు సమీర్‌లాగే ఉంటాడు. అవిటిదయిన కూతురుకి తోడు దొరికింది. చక్కటి బిడ్డ కూడా పుట్టాడు. ఇంక తన తర్వాత తన కూతురి గతి ఏమిటి అన్న సమస్య లేదు. అల్లుడు కూతురిని నెత్తిమీద పెట్టుకుంటున్నాడు అని మురిసిపోయాడు ఇన్నాళ్లు.

కానీ పెళ్లయి పిల్లలు కూడా ఉన్న సంగతి దాచి మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. రేపు తను పోగానే ఆస్తి అంతా ఊడ్చుకుని పోడని ఏమిటి గ్యారంటీ! పురుషోత్తంగారు ఆందోళనగా పాలిపోయిన మహేశ్వరి మొహం వైపు చూడలేక నీళ్లు నిండిన కళ్లని పక్కకి తిప్పుకున్నారు.

"నాన్నా...నేను సమీర్‌ని దింపి వస్తాను..." మహేశ్వరి కుర్చీలోంచి లేచి వంటింట్లోకి వెళ్లి కుక్కర్ పక్కకి పెట్టి గ్యాస్ ఆర్పింది. గ్యాస్ మంట కంటే ఎక్కువగా మండుతోంది మహేశ్వరి గుండె.



ఒక్కరోజూ అనుమానం రాలేదే. ఎంత చక్కగా నటించాడు. ఎంత మోసం...డబ్బు కోసం రెండో పెళ్లి... ఇక్కడ తమనీ, అక్కడ వాళ్లనీ అందరినీ మోసం చేశాడు. వాళ్లకీ ఏమీ తెలియదనిపిస్తోంది సమీర్ మాటలని బట్టి. మహేశ్వరి చెప్పులు వేసుకుంటుంటే శ్రీనివాసరావు గుమ్మంలో అడుగుపెట్టేడు. ముందు గదిలో కూర్చున్న సమీర్‌ని చూసి ఉలిక్కిపడి మహేశ్వరివైపు, మావుగారివైపు చూశాడు. శ్రీనివాసరావు మొహంలో ఆందోళన. కథ తెలిసిపోయిందనా?

"నాన్నా! అమ్మకి ఒంట్లో బావుండటం లేదు. పెద్ద ఆస్పత్రికి వెళ్లాలిట. అమ్మ నిన్ను పిల్చుకురమ్మంది.."

"ఈ అబ్బాయి ఎవరండీ?" మహేశ్వరి చాలా మామూలుగా అడిగింది లోపలి భావాలు పైకి రాకుండా జాగ్రత్త పడుతూ. "మా అబ్బాయి. వాడిని బస్సెక్కించి వస్తాను. వచ్చాక మాట్లాడుకుందాం..."

శ్రీనివాసరావు చకచకా వంకీకి ఉన్న ప్యాంట్, షర్ట్ తగుల్చుకున్నాడు.

కోపంతో నోరు విప్పబోతున్న తండ్రిని కళ్లతోనే కంట్రోల్ చేసుకోమని, నోరు విప్పవద్దని సైగ చేసింది మహేశ్వరి. శ్రీనివాసరావు, సమీర్ బయటికి వెళ్తోంటే పక్క పోర్షన్‌లో ఉన్న వసుంధర తమిళ వంటకం ఒకటి చేశానని ఓ గిన్నెలో వీళ్లకి రుచి చూపించడానికి తెచ్చింది.

"ఎవరా అబ్బాయి... దబ్బపండులా ఎంత బావున్నాడో..." సమీర్‌వైపు ముచ్చటగా చూస్తూ అంది.

"మావారి కొడుకు..." మహేశ్వరి అప్పటిదాకా ఉగ్గబట్టుకున్న దుఃఖం తన్నుకురాగా దోసిట్లో మొహం దాచుకుని వెక్కివెక్కి ఏడవడం మొదలుపెట్టింది.

"ఏమయింది బాబాయిగారూ..." వసుంధర పురుషోత్తంగారి వైపు చూసింది. శ్రీనివాసరావు నిజస్వరూపం గురించి విన్న వసుంధర నోరు తెరుచుకుని ఉండిపోయింది.

"అయ్యయ్యో శ్రీనివాసరావు ఇంత కిలాడీ అనుకోలేదే. ఒక్కసారి కూడా అలాంటి అనుమానం రాలేదు ఎవరికీ" వసుంధర గిన్నె టేబుల్ మీద పెట్టి వెనక వైపు పోర్షన్‌లో ఉన్న మాధవరావు, హేమలతలకి, ఇంట్లో భర్తకీ, మామగారికీ ఈ కథ చెప్పి అందర్నీ కూడగట్టుకుని మళ్లీ మహేశ్వరి ఇంట్లోకి వచ్చింది. ఆడవాళ్లు మహేశ్వరిని ఓదారుస్తున్నారు.

## 'ఫర్'కి గిరాకీ

రష్యన్స్ తయారుచేసే 'ఫర్'లకు ఎంతో పేరుండేది. స్వీడన్ లాంటి విదేశాల ప్రొడక్ట్ చూశాక రష్యన్స్ ఫర్‌లకి గిరాకీ తగ్గింది. చలికాలంలో వెచ్చగా కప్పుకునే ఈ ఫర్‌లు స్వీడన్ నుండి దిగుమతి చేసుకుంటున్నారు చాలా మంది. మిగిలిన దేశాలు కూడా స్వీడన్ వారి 'ఫర్'లకే మొగ్గు చూపుతున్నారు. రష్యన్ ఫర్ పరిశ్రమ ఇప్పటిలో ఈ నష్టాల నుండి కోలుకోలేదని అంటున్నారు. ఏది ఏమైనా సరుకులో నాణ్యత లోపిస్తే నష్టాల్ని ఎదుర్కోవాల్సిందే.

## నాన్ ఆల్కహాలిక్ బీరు

మద్యానికి దూరంగా ఉండే ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాక్‌లో ఆల్కాహాలు లేకుండా బీరు తయారు చేయగలిగితే వారు తాగడానికి రెడీ అంటున్నారు. ఇన్ని రోజుల్లో ఆల్కహాల్ లేని బీరు తయారు కోసం పోటీపడ్డా ఎట్టకేలకు రష్యా వ్యాపారి ఇగేర్ ఈ విషయంలో విజయం సాధించాడు. మతపరమైన అబ్జక్షన్స్ ఉన్న వారు ఇది తాగి ఆనందించవచ్చు. అయితే 2004 వరకూ అన్ని దేశాల్లోనూ తన బీరును మార్కెటింగ్ చేయాలని టార్గెట్ పెట్టుకున్నాడు.

## వింతలున్న పట్టణం

ప్రపంచంలోని వింతలన్నీ ఇసుకతో తయారుచేశారు జర్మనీలోని ఓ చిన్న పట్టణంలోని ప్రజలు. ఈ వింతలన్నీ ఇసుకతో తయారవ్వడం విశేషం. డెబ్బై మంది ఇసుక శిల్పులు శిల్పాల మాదిరి చెక్కడం అందర్నీ ఆకర్షించింది. అంతర్జాతీయ 'శాండ్ వరల్డ్' చూడ్డానికి రెండు లక్షల మంది వచ్చారు. అయితే ప్రపంచంలోని వింతలన్నీ సబ్జెక్ట్‌గా ఎంచుకోవడం అందర్నీ తృప్తి పరిచింది.

-శ్రీ




"చెప్పద్దూ... మహేశ్వరికి దేవుడు ఓ లోపం పెట్టినా చక్కని భర్త, బంగారం లాంటి బిడ్డనీ ఇచ్చాడని ఎన్నిసార్లు అనుకున్నామేగానీ ఇలాంటి వాడనుకోలేదు" హేమలత వాపోయింది.

మహేశ్వరి పెళ్లికి అద్దెకున్న రెండిళ్ల వాళ్ళు, తెలిసిన ఇంకో నాలుగు కుటుంబాల వాళ్లే పెద్దలు. శ్రీనివాసరావు తరఫున ఎవరూ లేరు. ఉన్నారు కానీ రాలేదు.

మూడేళ్ల క్రితం కొవ్వూరు వెళ్లడం, అక్కడే శ్రీనివాసరావుని కలవడం గుర్తుకొచ్చింది పురుషోత్తంగారికి.

★★★

కొవ్వూరు సొంత ఊరు అయినా పురుషోత్తంగారి తండ్రి పిల్లలు చిన్నగా ఉన్నపుడే భూములు, ఇల్లు అమ్ముకుని బయటపడడంతో ఊహ వచ్చాక పురుషోత్తంగారు ఎప్పుడూ కొవ్వూరు వెళ్లలేదు. మూడేళ్ల క్రితం పురుషోత్తంగారి బాబాయిగారి అబ్బాయి సూర్యవంశి వాళ్ల ఇల్లు అమ్ముకోడానికి వెళ్తూ పురుషోత్తంగారిని కూడా రమ్మన్నాడు. అన్ని వ్యవహారాలు ఊరి కరణంగారు ముందే సెటిల్ చేసి ఉంచడంతో వీళ్లు రెండు రోజులుండి ఫైనల్‌గా సంతకాలు చేసి డబ్బు తెచ్చుకువచ్చారు. అప్పుడే వీళ్లు కరణంగారింట్లో ఉన్నప్పుడు శ్రీనివాసరావు వాళ్లింటికి వచ్చాడు ఏదో పని మీద.

"ఇతను శ్రీనివాసరావు. మనవాళ్లే... మంచి కుటుంబం... పెద్దకుటుంబం. సరైన జీవనాధారం లేదు. పౌరోహిత్యం వచ్చు. కాస్త వేదం చదువుకున్నాడు. మీకెక్కడైనా ఇతనికి తగ్గ పని తెలిస్తే చెప్పండి..." కరణంగారు పురుషోత్తంగారితో, సూర్యవంశితో చెప్పాడు.

పురుషోత్తంగారికి అప్పుడే గుర్తుకొచ్చింది. తమ కాలనీలో కొత్తగా కట్టిన రామాలయంలోకి ఓ పూజారి కావాలి.

"మా కాలనీలో కొత్తగా రామాలయం కట్టారు. దాంట్లో ఒక పూజారి కోసం చూస్తున్నారు. ఇదిగో నా ఎడ్రస్. ఇక్కడకి వస్తే నేను చెప్తాను. పని అవుతుంది అనే అనిపిస్తోంది" కరణంగారి చేతిలో తన ఎడ్రస్ కాగితం పెట్టారు పురుషోత్తంగారు.

"ఈ ఉద్యోగం ఇతనికి వస్తే బావుంటుంది. పాపం పెద్ద సంసారం. తలచెడిన అమ్మా, అక్క, అన్నగారు, వదిన వాళ్ల అయిదుగురు పిల్లలు వీళ్ల కుటుంబం."

"పోస్ట్..."

కరణంగారు లేచి వెళ్లి గబగబా ఉత్తరాలు అందుకున్నారు.

"పిల్లలందరూ నార్త్, ఈస్ట్ అంటూ ఎగిరిపోయారు. మా పెద్దబ్బాయి ఢిల్లీలో ఉంటున్నాడు. రమ్మనమని ఎన్నాళ్ల నుంచో గోల పెటుతున్నాడు. దీపావళి తర్వాత వెళ్లి ఓ ఆరు నెలలు ఉండి వస్తాను" కరణంగారు కొడుకు ఉత్తరాన్ని అపురూపంగా చూసుకుంటూ అన్నాడు.

ఆ రోజు ఆయన తన వాక్యాన్ని పూర్తి చేసి ఉంటే! కథ మరోలా ఉండేది. రెండు రోజుల తరువాత పురుషోత్తంగారిచ్చిన ఎడ్రస్ కాగితం శ్రీనివాసరావు చేతిలో పెట్టారు కరణంగారు.

"ఓసారి వీలువెంట వెళ్లి కలుసుకుని రా. ఇంక నీ అదృష్టం."

ఇంకో రెండురోజులకే శ్రీనివాసరావు పురుషోత్తంగారిని కలిసాడు. పురుషోత్తంగారు గుడి ధర్మకర్తలతో మాట్లాడి అతన్ని చిన్నపూజారిగా వేయించాడు. మొదట్లో వీళ్లింట్లోనే ఓ మూల వరండాలో బట్టలు పెట్టుకుని గుడికి వెళ్లి వస్తుండేవాడు. అప్పుడే నారాయణరావు, మాధవరావుగార్లుసలహా ఇచ్చారు పురుషోత్తంగారికి మహేశ్వరిని చేసుకుంటారేమో అడగండని.

"లక్షణంగా ఉన్నాడు మనిషి. పూజారయితేనేం మంచివాడు. మూడు నెలలుగా చూస్తున్నా శుభ్రమైన కుర్రాడు. అమ్మాయిని అడగండి." పురుషోత్తంగారికి వాళ్లు చెప్పింది నచ్చింది. మహేశ్వరికి పాతికేళ్లు రాబోతున్నాయి. అవిటితనం..అంతంత మాత్రమైన రూపం. ఎవరు చేసుకుంటారు? పిల్లాడు ఒప్పుకుంటే ఇంట్లోనే ఉంటాడు. కూతురి బాధ్యత తీరుతుంది.

నారాయణరావుద్వారా అడిగించడం, శ్రీనివాసరావు ఒప్పుకోవడం, పెళ్లి ఇరవై రోజుల్లో జరిగిపోవడం అన్నీ చకచకా జరిగిపోయాయి. పురుషోత్తంగారు కొవ్వూరు వెళ్లి వాళ్ల పెద్దవాళ్లతో మాట్లాడి వస్తానంటే వద్దన్నాడు శ్రీనివాసరావు.

"వాళ్లు ఈ పెళ్లికి ఒప్పుకోరు. వాళ్లకి తెలియకుండా ఉంటేనే మంచిది. మీ అమ్మాయిని నేను పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటాను. కానీ నాదో విన్నపం. నా సంపాదన నేను ఇక్కడ ఇవ్వలేను. మా ఇంట్లో ఎన్నో సమస్యలున్నాయి. నా డబ్బు అక్కడికే పంపించుకుంటాను. నాకు కట్నకానుకలు అక్కరలేదుకానీ ప్రతీనెలా ఓ వెయ్యి రూపాయలు నా ఖర్చులకి ఇవ్వాలి. కొన్నాళ్ల పాటే. నా అవసరాలు తీరే వరకే." శ్రీనివాసరావు మాటలు ఎవరికీ పెద్ద అభ్యంతరంగా తోచలేదు. పెద్దవాళ్లకి తెలియకూడదు అన్నది కూడా సబబే అనిపించింది.

పెళ్లయిన మూడేళ్లుగా శ్రీనివాసరావు ఆప్యా

యంగా, అందరికీ తలలో నాలుకలా ఉంటు న్నాడు. మహేశ్వరికి ఇంటిపనిలో, వంట పనిలో సాయం చేస్తాడు. అద్దెకున్న వాళ్లతో, వాళ్ల పిల్ల లతో సరదాగా ఆప్యాయంగా ఉంటూ మంచి వాడు అన్న పేరు తెచ్చుకున్నాడు. ఇప్పుడది అంతా నటనా? శ్రీనివాసరావు వెనక్కి రాగానే ఎలా నిలదీయాలి? ఏం చేయాలా? అన్న తర్జనభర్జ నలు జరుగుతుండగా శ్రీనివాసరావు వచ్చాడు. వస్తూనే అందరివైపు ఓసారి చూసి మాట్లాడకుండా బట్టలు, తన సామాను సర్దుకోవడం మొదలు పెట్టాడు.

"ఇంక నీ గుట్టు రట్టయిందని బిచాణా ఎత్తే య్యాలనుకుంటున్నారా?'' నారాయణరావు గట్టిగా అరిచాడు.

"మహేశ్వరి గతి... ఈ పిల్లాడి గతి ఏమిటి?... ఎంత పని చేశావు. నంగనాచిలా ఉంటావు చూస్తే...'' మాధవరావు అందుకున్నాడు.

"నేనెవ్వరినీ మోసం చేయలేదనే అనుకుంటు న్నాను. రెండో పెళ్లి చేసుకున్నాను తప్పే కావచ్చు. అయితేనేం మహేశ్వరిని ప్రాణంలా చూసుకు న్నాను. బాబుకి మంచి తండ్రిగానే ఉన్నాను. మామగారికి ఒంట్లో బావుండనప్పుడు బాధ్యతగా అన్నీ చేశాను. ఇద్దరు అక్కలనీ, తమ్ముళ్లనీ సమంగా ఇష్టపడ్డాం. ఇద్దరు భార్యలనీ నేను అలాగే సమంగానే ప్రేమించగలుగుతున్నాను. సుభద్రతో నాకు చాలా చిన్న వయస్సులోనే పెళ్లయింది. పిల్లలు చాలా త్వరగా పుట్టారు. నా వయస్సు ఎక్కువ కాకపోవడంతో మీకు అనుమానం రాలేదు. నా డబ్బు అవసరం నన్ను నోరు తెరిచి ఆ నిజం చెప్పనివ్వలేదు. మహేశ్వరిని ప్రేమించే వ్యక్తి, బాధ్యతగా చూసుకునే వ్యక్తి మీకు కావాలి. నాకు ఉండడానికి నీడ, ఇక్కడ ఖర్చులు భరించే మనుషులు దొరకడం నచ్చింది. ఇక్కడ మహేశ్వరి జీవితానికి పరిపూర్ణత లభిస్తుంది. అక్కడ నా పిల్లలూ కడుపునిండా తింటారు అనుకున్నాను. ఇద్దరికీ న్యాయం జరిగిందనే నా అభిప్రాయం. మహేశ్వరి ఆస్తిని కొట్టెయ్యాలని కానీ, ఇక్కడ నుంచి అంతా అక్కడికి తరలించాలని అన్న అభి ప్రాయం నాకెప్పుడూ లేదు. ఇంకో విషయం సుభ ద్రకి నేను మహేశ్వరిని పెళ్లి చేసుకున్న సంగతి తెలుసు.''

"తెలుసా?''

"తెలిసే ఒప్పుకుందా?''

"అవును. తన కడుపున పుట్టిన బిడ్డలకి రెండు పూటలా తిండి, చదువు సంధ్యలకి లోటురాదను కుంది. నేను సుభద్రని చూడ్డానికి వెళ్తున్నాను కొన్నిరోజులు. తన ఆరోగ్యం కుదుటపడేవరకూ రానేమో... మళ్లీ వచ్చాక ఉండనిస్తే ఇదివరకటిలాగే ఉందాం. నా వైపు నుంచి ఏ తేడా లేదు...''

మహేశ్వరి ఆలోచిస్తోంది. శ్రీనివాసరావు అన్నది కొంత నిజమే. అతనికి ముందే పెళ్లయింది. పిల్లలున్నారు అన్నది తప్ప తనకు మంచి భర్తగానే ఉన్నాడు.. తనకి ఒంట్లో బాగుండకపోయినా, బాబుకి ఒంట్లో బాగుండకపోయిన అతను పడిన ఆందోళన నటన కాదు. తండ్రికి హార్ట్‌ఎటాక్ వచ్చి నపుడు ఎంతలా సేవ చేశాడు. అందుకేగా రెండు నెలల నుంచీ ఊరికి కూడా వెళ్లనిది. తన సంపా దన ఏం ఇక్కడ ఇవ్వటం లేదు కానీ, ఇక్కడిది ఏవీ కొట్టియ్యలేదు. ఇంట్లోంచి డబ్బు, చిన్న చిన్న బంగారు వస్తువులు మాయం చేయగలిగి ఉండే వాడు. అలా చేయలేదు. డబ్బు వాళ్లకి పంపించడా నికని తీసుకున్నా డబ్బు మనిషిగా ప్రవర్తించలేదు. చక్కటి బిడ్డ, మన్మథుడిలాంటి భర్త ఇంతకన్నా ఏం కావాలి? మహేశ్వరి గబగబా రెండు చీరలు ఓ బ్యాగ్‌లో కుక్కింది. మంచంలో పడుకున్న గణేష్‌ని భుజానికెత్తుకుంది. అందరూ ఆశ్చర్యంగా చూస్తు న్నారు.


"నువ్వు ఎక్కడికి?''

"నాన్నా... నేనూ ఈయనతో వెళ్తున్నాను అక్క య్యని చూడ్డానికి. ఆయనేమంత తప్పు చేశారని మీరిలా బాధ పడడానికి? నా బతుక్కో అర్థం కల్పించి అనురాగాన్ని, ఆప్యాయతనీ ఇచ్చిన ఈయన నాకు దేవుడే.''

"పద... బస్ తొందరగా పట్టుకుంటే రాత్రికల్లా కొవ్వూరు చేరుకోవచ్చు'' శ్రీనివాసరావు మహేశ్వరి భుజంమీద నుంచి బాబుని తీసుకుని తన భుజం మీద పడుకోబెట్టుకున్నాడు. శ్రీనివాసరావు ముందు నడుస్తుంటే మహేశ్వరి అతనిక వెనుకే నడిచింది.

ఎంతో జటిల సమస్య అనుకున్న వాళ్లకి, దీనికి పరిష్కారమేమిటా అని తలలు బద్దలు కొట్టుకున్న వాళ్లందరికీ మహేశ్వరి సమస్యని చిటికెలో చిన్నది చేసి పారేయడం అబ్బురంగా ఉంది. మహేశ్వరి స్థిత ప్రజ్ఞతని మెచ్చుకుంటూ ఆటో కోసం ఎదురు చూస్తున్న వాళ్ల వైపు ముచ్చటగా చూస్తూ నిలబ డ్డారు. బతుకు బండిని ఈడ్వడానికి మనిషి ఎన్నెన్నో మార్గాలు వెతుకుతూ ఉండు. అతను ఎన్నుకున్న దారి విభిన్నమైనది. కానీ ఎన్నుకున్న దాన్లో బాధ్యతా యుతంగా ప్రవర్తి స్తున్న అతను దోషి కాడేమో? ఆటో ఎక్కిన మహేశ్వ రికి, శ్రీనివాసరావుకి అప్రయత్నంగా చేతులెత్తి ఊపారు.

★



## అంతా తెలుసు

పెళ్లి చేసుకున్నాక చాలా హేపీగా ఉన్నా నంటోంది అందాలతార సౌందర్య. సినిమా ఇండస్ట్రీ గురించి తనకు బాగా తెలుసం టోంది. 'ఇప్పుడు సినిమా ఇండస్ట్రీ ఖరీదైన జూదం అయిపోయింది. బాగా బడ్జెట్ పెరిగి పోయింది. తారలతో పాటూ అన్ని వర్గాల వారు టెన్షన్స్‌తో ఉంటున్న రోజులివి. అందుకే అంతా చాలా జాగ్రత్తగా ప్లాన్ చేసు కుంటున్నారు. సినిమా ఇండస్ట్రీ ఇంకా బాగు పడాలంటే ఈ వాతావరణం అంతగా దోహద పడదు. అంతా కలిసి చర్చించుకుని అవాంఛ నీయమైన పోటీని నివారించాలి' అంటోంది సౌందర్య. అలా ఆలోచించేవారెంతమంది?

